# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## 10హెచ్‌పీ మోటారుతో రైతుకు ఆర్థిక భారం..

నాకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో బోరు బావికి 5 హెచ్‌పీ మోటారును ఏర్పాటు చేసుకుని పంటలు పండిస్తున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటుతో వరి పంటను పండించుకుంటున్నాను. గతంలో ఉమ్మడి పాలకులు రైతులను పట్టించుకోలేదు. రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు చాలని, 10 హెచ్‌పీ మోటారు పెడితే సాగుకు నీరందుతుందని చెప్పడం దుర్మార్గం. 10హెచ్‌పీ మోటారు ధర ఎక్కువగా ఉంటుంది. రైతులు కొనుగోలు చేయలేరు. ఏకదాటిగామూడు గంట లు 10హెచ్‌పీమోటారును వాడితే బావిలో ఉన్న నీరంతా ఇంకిపోతుంది. అంతేకాకుండా ట్రాన్స్‌ఫార్మర్ మీద లోడు పడి మోటారు కాలిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి దిక్కుమాలిన ఆలోచన చేసే కాంగ్రెసోళ్లకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలె. సీఎం కేసీఆర్ రైతుల కోసం 24 గంటల నాణ్యమైన కరెంటు, రైతుబంధు, రైతు భీమా పథకాలు తీసుకువచ్చి రైతులను ఆదుకుంటుండు.నా భర్త అనారోగ్యంతో మృతిచెందగా రైతు బీమా కింద కేసీఆర్ ప్రభుత్వం రూ.5 లక్షలు అందజేసింది. పది రోజుల్లో నా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి. నా పిల్లలను చదివించుకుంటున్నాను. బోరు, మోటారు ఏర్పాటు చేసుకున్నాను. అలాగే నాకు వితంతు పింఛన్ రూ. 2 వేలు వస్తుంది. రైతులు బాగుండాలం టే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి. రైతులు, ప్రజలు అందరు కేసీఆర్ సార్ వైపే ఉన్నారు.

**- కుర్మ విజయ, జిల్లెడ గ్రామం, వేమనపల్లి మండలం**



## రైతుల సంక్షేమం కోసమే ధరణి

రైతుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం. ఆయన స్వయంగా రైతు కావడంతో రైతుల కష్టాలు తెలుసు. ధరణి ద్వారానే భూములకు రక్షణ. ఎప్పుడో తాతల నాటి కాలంలో తెల్ల పేపర్ మీద రాసుకొని భూమి కొంటే దానిని సాదాబైనామా పేరిట ధరణి పోర్టల్‌లో ఎక్కించి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తుండు. ధరణి వల్లే రైతుల భూములపై హక్కులు వచ్చినయ్. దీన్ని తీసి కాంగ్రెసోళ్లు భూమాత తీసుక వస్తామని చెప్పడాన్ని రైతుగా నేను వ్యతిరేకిస్తున్నాను. అయిన వారు వచ్చేదులేదు.. సచ్చేదిలేదు. గన్నేండ్లు పాలించనప్పుడు రైతులకు ఏం చేసిర్రు.. ఇప్పుడు అచ్చి ఏంజేస్తరు.. వాళ్ల పాలనలో రైతులు పడ్డ కష్టాలు చాలవా.. సక్కగ కరెంట్, నీళ్లు ఇవ్వక రైతులకు నరకం చూపించురు. మళ్ల వాళ్ల మాటలు నమ్మి కష్టాలను కోరి తెచ్చుకోం. ముఖ్యంగా తెలంగాణ పట్టాదారు పాసు బుక్కు రావడంతో భూమిపై హక్కులు వచ్చినవి. ఇంట్లో భూమి సమ స్యలు తీరినయి. ఏ కుటుంబంలోనైనా భూమి అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా ఇద్దరు ఉంటే సరిపోతుంది. అంతేకాకుండా వేలు ముద్ర పెడితేనే ఆ భూ మి వివరాలు ఓపెన్ అయి వేరే వారికి అమ్మినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ వస్తే పాత పద్ధతిలో మళ్లీ భూసమస్యలు వస్తయి. దళారుల వ్యవస్థ మొదలవుతది. కాంగ్రెస్ పాలన వద్దు.. ధరణి తొలగించ వద్దు. మళ్లా కేసీఆర్ రావాలే. మేమంతా కారు గుర్తుకే ఓటేస్తం.

**- బెడద పోచయ్య,పెద్దంపేట, హాజీపూర్ మండలం**

# మూడు గంటలిస్తే మునుగుడే..

- కాంగ్రెసోళ్ల మాటలు అర్థరహితం
- మళ్లీ పాత రోజులే తెస్తమంటున్నరు
- 10 హెచ్‌పీ మోటర్లు వాళ్లే కొనిస్తరా..?
- ధరణితీసేసి దళారీ రాజ్యం తెస్తరా..?
- ఇగ చేతి పార్టోళ్లకు ఓటుతో బుద్ధి చెబుతం
- అన్నింటా అండగా నిలిచిన కేసీఆర్‌కే జై కొడుతం..

*'కాంగ్రెస్ లీడర్ల మాటలు దారుణంగా ఉన్నయ్. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా రైతులకు వీళ్లు చేసిందేమీ లేదు. నాడు ఎంతో గోస పెట్టిన్రు. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు అప్పుల బాధతో సచ్చిపోయినా మా దిక్కు సూడలే. గిప్పడు గెలిచినట్లే పగటి కలలు కంటున్నరు. వీళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, వచ్చేందుకు మభ్య పెడుతున్నరు. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తరట. అట్లయితే మళ్లీ పాతరోజులే వస్తయ్. మా బతుకులు ఆగమైతయి' అని జిల్లా రైతులు మండిపడుతున్నరు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లతో బుద్ధి చెబుతమని స్పష్టం చేస్తున్నరు. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటమని చెబుతున్నరు.*

ధరణి
తెలంగాణ ప్రభుత్వం



## ధరణి పోర్టల్ ఎత్తివేస్తే రైతులకు అరిగోసే

కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో పడేస్తానని అనడం సరైంది కాదు. ధరణి పోర్టల్ ద్వారా సులువుగా పట్టాలు అవుతున్నాయి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా రైతులకు స్లాట్ బుక్ చేసుకున్న ఒక్క రోజులోనే పట్టాతోపాటు, మ్యూటివేషన్‌లు జరుగుతున్నాయి. వెంటనే తహసీల్దార్ పట్టా నమూనా కాపీని రైతులకు అందజేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని చెప్పడం ఏమిటి.? ధరణి పోర్టల్ రద్దు అయితే నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి రైతులకు వస్తుంది. మళ్లీ పాత కష్టాలు మొదలవుతయి. ఏదైన ఆపదొస్తే భూమి అమ్ముకోవాలంటే మళ్ల పట్వారీ చుట్టూ, ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగలనా. మళ్లీ భూసమస్యలు పెరిగి గొడవలు మొదలవుతయి. రైతు ఆత్మహత్యలు పెరుగుతయి. మళ్లా లంచాలు మొదలవుతాయి. ఈ దిక్కుమాలిన ఆలోచనలు కాంగ్రెస్ మానుకోవాలి.అవగాహన లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెసోళ్లకు సిగ్గుండాలె.మ గన్నేండ్లు పాలించినప్పుడు చేయని పనులు ఇప్పుడు చేస్తాం ఒక్కసారి అవకాశం ఇవ్వమని మాయ మాటలను నమ్మం. రైతులకు మేలు చేసే కేసీఆర్ వెంటనే రైతులు, ప్రజలు ఉంటరు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుంది.

**- గావిడి రవీందర్‌రైతు, సుంపుటం గ్రామం,వేమనపల్లి**

## ధరణిని తీసేస్తే దళారులదే రాజ్యం



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను ఎత్తేస్తామని అంటున్నారు. ధరణిని తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది. రైతులు అనేక ఇబ్బందులు పడ్డరు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలను పట్టించుకోలేదు. రైతులు భూముల పట్టాల కోసం నెలల తరబడి ఆఫీస్‌ల చుట్టూ తిరిగేవారు. ఏళ్లు గడిచిన భూమి పట్టా కాకపోతుండే. చివరకు దళారుల చేతుల్లో మోస పోయేవారు. సీఎం కేసీఆర్ రైతుల బాగు కోసం అనేక పథకాలు తీసుకువచ్చిండు. ధరణి పోర్టల్‌తో పట్టాలు తొందరగా జరుగుతున్నాయి. అలాగే మ్యూటివేషన్ కూడా జరుగుతుంది. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తుండు. కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నరు. మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలే. రైతులందరు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారు.

**-వీరమల్లు శ్రీనివాస్, జిల్లెడ గ్రామం, వేమనపల్లి మండలం**



## మూడుగంటల కరెంటుతో బతికేదెట్లా

మూడుగంటల కరెంటు వ్యవసాయానికి ఎట్లా సరిపోతుంది. మూడు గంటల కరెంటుతో ఒక్కదొయ్యకూడా పారదు. ఆ మూడు గంటలు కూడా ఎప్పుడు వస్తదో కూడా తెలియదు. మాకు ఎనుకటి కాలం గుర్తుకువస్తుంది. ఎనుకట కరెంటు వత్తదో రాదోనని ఎపుడు కంటిమీద కునుకు లేకుండా బాయికాడనే పడుకునేటోళ్లం. కాంగ్రెస్ అంటున్నట్లు 10 హెచ్‌పీ మోటార్లు పెడితే అంత ఖర్చు రైతులు భరించలేరు. రైతులను ఆగం చేసేందుకే కాంగ్రెస్ నాయకులు అట్లా మాట్లాడుతున్నరు. ఎద్దెవుసం తెలవనోడు కూడా..ఇయళ్ళ రైతుల గురించి మాట్లాడుతుండ్రు. మాయమాటలు చెప్పి రైతులను మోసం చేయాలని కుట్ర పన్నుతున్నరు కాంగ్రెసోళ్లు. వాళ్ల మాటలను నమ్మి మళ్ల మోసపోం. మాకు పాత రోజులు మాకద్దు. వాళ్ల పాలన వద్దు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్‌ను కాదని ఇంకోళ్లకు మేము సపోర్టు చేయం. రైతులంతా కేసీఆర్ సారుతోనే ఉండి మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం.

**- బెంబడి రమేశ్, పెద్దంపేట, హాజీపూర్ మండలం**

## కరెంటుపై కాంగ్రెసోళ్లకు అవగాహన లేదు

కాంగ్రెసోళ్లకు కరెంటుపై అవగాహన లేని మాటలు మాట్లాడుతుండ్రు. 10 హెచ్‌పీ మోటార్లతో వ్యవసాయం సాధ్యమేనా. ఆ మోటార్లు వాడితే ఎంత కరెంటు కాలుతదో వాళ్లకు తెల్వదు. పాత బోరు మోటర్లు తీసేసి కొత్తవి వేయాలా.. పైపులు ఉంటాయా. మోటారు కెపాసిటికీ ఎక్కడి పైపులు అక్కడే పగిలిపోతాయ్. పొలాలు ఎండి పోతాయి. కాంగ్రెస్ నాయకులకు ఎవుసం గురించి ఏం తెలుసు. మూడు గంటల కరెంటుతో ఒక్క మడి పారుతదా. పైపులు ఆ మడికి ఈ మడికి సాపేసరికే మస్తు టైం పడుతది. ఆలోపల ఉన్న కరెంట్ పోతే మడి ఎండుడేనా.. అట్లయితే పొలం పారుతదా.. పంటలు పండుతయా..రైతులను అప్పులపాలు చేయాలని కుట్రలు చేస్తర్రు. వాళ్ల మాటలు నమ్మితే మనల్ని నట్టేట ముంచుతరు. మళ్ల పాత కష్టాలు మొదలవుతయి. ఎట్టి పరిస్థితిల్లో నమ్మేది లేదు.రైతులపై రాజకీయం చేసి పబ్బం గడుపుదామనేటోళ్లకు తగిన బుద్ధి చెబుతం. కేసీఆర్ సార్‌తోనే 24 గంటల కరెంటు, నిండుగా సాగు నీళ్లు, పంటలకు పెట్టుబడి సాయం, రైతుబీమా... ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇవన్నీ ఇవ్వంగా దిక్కుమాలిన కాంగ్రెస్ పాలన మాకెందుకు.. మళ్లా కేసీఆర్ సారుకే ఓటు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటం.

**- భూషవేణి రాజగౌడ్ ,పెద్దంపేట, హాజీపూర్ మండలం**

